## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ విజయదుందుభి

- ఫలించిన కేటీఆర్ వ్యూహం
- విజయోత్సహంలో పార్టీ శ్రేణులు

అర్బన్ బ్యాంకు ఎన్నికల విజేతలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, జూన్ 6 (నమస్తే తెలంగాణ)/ సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికనల్లో బీఆర్ఎస్ విజయ దందుభి మోగించింది. 12స్థానాల్లో ఎనిమిందిటిని కైవసం చేసుకుని సత్తా చాటింది. తెలంగాణ ఆవిర్భావం నుంచి వరుసగా గెలుస్తూ హ్యాట్రిక్ కొట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యూహం ఫలించగా, పార్టీ శ్రేణుల్లో విజయోత్సాహం నెలకొన్నది. గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### విజేతలు వీరే..

డివిజన్ ఒక్కటి చొప్పున 12పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. 12 స్థానాల్లో 61 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మొత్తం 6,177 మంది ఓటర్లు ఉండగా, 4,755 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ 77శాతం నమోదైంది. 1వ డివిజన్ నుంచి రాపెల్లి లక్ష్మీనారాయణ(బీఆర్ఎస్), 2వ డివిజన్ గుడ్ల సత్యానందం (ఇండి), 3వ డివిజన్ చొప్పదండి ప్రకాశ్ (కాంగ్రెస్), 4వ డివిజన్ అడ్డగట్ల మురళీ (బీఆర్ఎస్), 5వ డివిజన్ పాటి కుమార్ రాజు (బీఆర్ఎస్), 6వ డివిజన్ బుర్ర రాజు (బీఆర్ఎస్), 7వ డివిజన్ వేముల సుక్కమ్మ (బీఆర్ఎస్), 8వ డివిజన్ అడ్డగట్ల దేవదాస్(బీఆర్ఎస్), 9వ డివిజన్ ఎనగందుల శంకర్(బీఆర్ఎస్), 10వ డివిజన్ వలస హరిణి (ఇండి), 11వ డివిజన్ పత్తిపాక సురేశ్ (బీజేపీ), 12 డివిజన్ నుంచి కోడం సంజీవ్ (బీఆర్ఎస్) గెలుపొందారు. డైరెక్టర్లకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పోలింగ్ సందర్భంగా ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఫలించిన కేటీఆర్ వ్యూహం ..

అర్బన్‌బ్యాంక్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహం ఫలించింది. ఎన్నికల ముందు రెండురోజులుగా ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రామన్న చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు మందు, విందు, ఓటుకు నోటు భారీగా పంచిపెట్టారు. అయినా ఓటర్లకు ఎన్ని రకాలుగా ఎర చూపినా కూడా ? వారి మాయలో పడకుండా బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటేసి రామన్నపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించినందుకు కేటీఆర్ ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులకు, వారి గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులను అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కేటీఆర్ సూచనల మేరకు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు చీటి నర్సింగరావు, చిక్కాల రామారావు, తోట ఆగయ్య జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్ కృషి చేశారు. అభ్యర్థులు గెలిచిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. గెలిచిన అభ్యర్థులను పార్టీ నాయకులు అభినిందించారు.

### విజేతలు వీరే..

రాపెల్లి లక్ష్మీనారాయణ — గుడ్ల సత్యానంద్
చొప్పదండి ప్రమోద్ — అడ్డగట్ల మురళి
పాటి కుమార్‌రాజు — బుర్ర రాజు
వేముల సుక్కమ్మ — అడ్డగట్ల దేవదాస్
ఎనగందుల శంకర్ — వలస హరిణి
పత్తిపాక సురేశ్ — కోడం సంజీవ్

# ప్రైవేట్ వద్దు.. సర్కారే ముద్దు

- ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించండి
- ప్రారంభమైన బడిబాట

జిల్లా వ్యాప్తంగా గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. సర్కారు బడుల్లో కల్పిస్తున్న వసతులు, అందిస్తున్న విద్యాబోధన, సాధించిన ఫలితాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్యనందిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ బడులు వద్దు.. సర్కారు బడులే ముద్దు.. అంటూ గ్రామాల్లో ప్రచార ర్యాలీలు తీసి అవగాహన కల్పించారు. తప్పనిసరిగా చిన్నారులను సర్కారు బడిలోనే చేర్పించాలని కోరారు.

– తెలంగాణచౌక్/ వేములాడ రూరల్/ ముస్తాబాద్/గంభీరావుపేట/ ఎల్లారెడ్డిపేట, జూన్6

తెలంగాణ చౌక్: బడిబాట కార్యక్రమంలో నెహ్రూనగర్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యా సంవత్సరం ఈ నెల 12న ప్రారంభం కానుండడంతో పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్యా బోధన, సకల వసతులపై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి విస్తృత ప్రచారం చేశారు. ఇక్కడ హెచ్ఎంలు గంగారాం, బాలెల్లయ్య, బాలరాజు ఉన్నారు.

- వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లో బడిబాట నిర్వహించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ విద్యార్థులను సర్కారు బడిలోనే చేర్పించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో సమకూరుస్తున్న సదుపాయాలతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం, మధ్యాహ్నభోజనం వసతితోపాటు నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు విద్యార్థుల తల్లితండ్రులకు వివరించారు. ఇక్కడ హెచ్ఎం కిషన్, అధ్యాపకుడు సంతోష్, తదితరులు ఉన్నారు.
- జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం భాగ్యరేఖ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఇంటింటికెళ్లి విద్యార్థుల పేర్లు నమోదు చేసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే అత్యాధునిక సౌకర్యాలపై వివరించారు. మొదటి రోజు 12మంది విద్యార్థులను ఆరో తరగతిలో పేర్లు నమోదు చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, పరమేశ్వర్, భారతి, రజిత, కీర్తి ఉన్నారు.
- ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. సర్కారు బడుల్లో అందుతున్న సౌకర్యాలు, అందిస్తున్న విద్యపై ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అవగాహన కల్పించారు.
- ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బాడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మీ చిన్నారులను మా బడి లో చేర్పించండి.. వారి బంగారు భవిష్యత్‌కు మాది బాధ్యత.. అంటూ అడ్మిషన్లు చేయించారు. ఇక్కడ నోడల్ అధికారి రాజిరెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వేములవాడ రూరల్: ఎదురుగట్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట: లింగన్నపేటలో బడి బాట ద్వారా విద్యార్థులకు అవగాహన చేస్తున్న ఉపాధ్యాయులు

ముస్తాబాద్: మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు

## కిడ్నాప్ కేసులో నలుగురి రిమాండ్

వేములవాడ రూరల్, జూన్ 6: ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన చింతకుంట నవీన్‌ను అపహరించిన నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. అనుపురం గ్రామానికి చెందిన చింతకుంట ప్రవీణ్, తన భార్య కళ్యాణిని తీసువచ్చేందుకు వట్టెంల వెళ్లాడు. ఆమె అక్కడ లేకపోవడంతో, బంధువుల గ్రామమైన ఫాజుల్‌నగర్‌లో గండి రాజు ఇంటికెళ్లాడు. ఈ క్రమంలో ప్రవీణ్‌పై గండి రాజు, ఆకుల రాకేశ్, కనకట్ల శ్రీనివాస్, మద్దివేణి సాయికుమార్ దాడి చేసి కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. ప్రవీణ్ తండ్రి కిషణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మహిళల రక్షణకే షీ టీమ్స్: ఎస్పీ

తెలంగాణ చౌక్, జూన్ 6: మహిళ రక్షణే ధ్యేయంగా షీటీమ్స్ పనిచేస్తాయని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గత మే నెలలో షీటీస్ ద్వారా నమోదైన పోలీసుల కేసుల వివరాలను గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. మహిళలు, యువతులు మౌనం వీడి నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రద్దీ ప్రదేశాల్లో షీ టీం సిబ్బంది మఫ్టీలో ఉంటూ నిఘూ పెడుతున్నారని వివరించారు. గత మే నెలలో మహిళలను వేధించిన పోకిరీలపై 3 కేసులు, 4 పెట్టి కేసులు నమోదు చేశామన్నారు. మహిళలు, విద్యార్థులు వేధింపులకు గురైతే షీ టీం నంబర్‌కి గానీ (87126-56425), డయల్ 100కి గానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730

CHANGE OF NAME

I CH LATHA W/o ARMY No: 15331620H, Rank: HAV Name: Cherala Chiranjeevi, R/o. H.No. 7-31, Vill: Mallannapalli, Post: Rachapalle, Mandal: Ellandakunta, Dist: Karimnagar, State: Telangana, Pin: 505475, have changed my name from CH LATHA to CHERALA LATHA vide Affidavit sworn Before M SADAIAH Notaty, Jammikunta date: 1-6-2024.

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## సహకార సంఘ భవన నిర్మాణం కూల్చివేత

వేములవాడ రూరల్, జూన్ 6: అనుపురంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించ తలపెట్టిన సహకార సంఘ భవనాన్ని ఓ వ్యక్తి ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశాడు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ మండలం అనుపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానంతో రైతులకు అందుబాటులో ఉండేలా సహకార సంఘ భవన నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, అప్పటి సర్పంచ్ వెంటరమణ, సొసైటీ చైర్మన్ సల్మాన్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్, తదితరులు భూమిపూజ చేశారు. ఇటీవల సహకార సంఘ భవన నిర్మాణ పనులను వైస్ చైర్మన్ ప్రారంభించారు. కాగా, సహకార సంఘ భవనం తన ఇంటి ముందు నిర్మిస్తున్నారంటూ గ్రామానికి చెందిన కనకరాజు డీపీవోకు ఫిర్యాదు చేయడంతో సహకార సంఘం అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగుతున్న క్రమంలో కనకరాజు రెండు రోజుల క్రితం ఎక్స్‌కవేటర్ సాయంతో సహకార సంఘ ప్రహరీని కూల్చివేశాడు. జీపీ పాలకవర్గ తీర్మానంతో నిర్మిస్తున్న సహకార సంఘం భనవ ప్రహరీని ఎలా కూల్చివేస్తాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కనకరాజు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేశాడని, ఈ విషయపై విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

కూల్చివేసిన సహకార సంఘం భవన నిర్మాణం

## ఉరుములు, మెరుపులతో వర్షం

రుద్రంగి: కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలపై కప్పిన టార్పాలిన్లు

వేములవాడ/వేములాడ రూరల్/రుద్రంగి/ ఎల్లారెడ్డిపేట, జూన్ 6: జిల్లాలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో గురువారం వర్షం పడింది. రెండు నెలలైనా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసిపోయింది. పలు చోట్ల పిడుగులు పడడంతో ఒకరికి గాయాలు కాగా, రెండు ఆవులు మృతిచెందాయి. వేములవాడలోని కట్టు కాలువ సమీపంలో స్తంభంపై పిడుగు పడడంతో విద్యుత్ లైన్ తెగిపోయింది. సెస్ ఏఈ సిద్ధార్థ మరమ్మతులు చేపట్టారు.

- రుద్రంగి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మండలంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురు గాలులు వీస్తుండడంతో మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అలాగే రుద్రంగిలోని కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం మ్యాచర్ వచ్చినప్పటికీ కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి తడిసి ముద్దయింది. మ్యాచ్చర్ వచ్చినప్పటికీ రెండు ధాన్యం కొనడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.
- ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన అమరగొండ ఎల్లయ్య గ్రామ శివారులోని తూం కుంట వద్ద గొర్రెలను మేపుతూ పక్కన పిడుగు పడింది. దీంతో గొంతు, నడుముకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఎల్లయ్యను మండల కేంద్రంలోని దవాఖానకు తరలించారు.
- వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లికి చెందిన కల్లూరి లచ్చయ్య తనకున్న రెండు ఆవులను చెట్టు వద్ద కట్టేశాడు. గురువారం సాయంత్రం వర్షంతోపాటు పిడుగులు పడడంతో చెట్టు కింద ఉన్న ఆవులు అక్కడికక్కడే మృతిచెందాయి. ₹1.50లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు విలపించాడు.

పిడుగుపడి మృతిచెందిన రెండు ఆవులు

# గ్రూప్-1 ప్రిలిమినరీ పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టరేట్, జూన్ 6: గ్రూప్-1 ప్రిలిమినరీని ఈ నెల 9న జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, రీజినల్ కోఆర్డినేటర్లతో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం వెయ్యి సెంటర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ పరీక్షకు దాదాపు 4 లక్షలకు పైగా మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రతి కేంద్రంలో అభ్యర్థులను తనిఖీ చేయాలన్నారు. కేంద్రాల పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేయాలని సూచించారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అనురాగ్‌జయంతి, అదనపు కలెక్టర్లు

### జిల్లాలో 15సెంటర్లు ఏర్పాటు

జిల్లాలో 4,699మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 15కేంద్రాలను ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ నంబర్‌కు (9398684240) ఫోన్ చేయాలని సూచించారు.

### ముందుగానే చేరుకోవాలి

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే చూసుకోవాలని అదనపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి సూచించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 9గంటల వరకు కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం 10గంటల తర్వాత అనుమతి ఉండబోదని స్పష్టంచేశారు. సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో వడ్లూరి శ్రీనివాస్, పర్యవేక్షకుడు వేణు ఉన్నారు.

### నిబంధనల ప్రకారమే ఎగ్జామ్: సీఎస్

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పక్కాగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణ, వానకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్ల సర్వే, స్కూల్ యూనిఫామ్‌పై రాష్ట్ర హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, భీమ్యా నాయక్, అధికారులు హాజరయ్యారు.

## ఉపాధి కూలీల ఆందోళన

చందుర్తి, జూన్ 6: ఉపాధిహామీ పథకంలో భాగంగా కట్టలింగంపేట శివారులోని గుట్ట ప్రాంతంలో గురువారం కందకాలు తవ్వే పనులు ప్రారంభించారు. దాదాపు 40మంది కూలీలు ఉదయం 7గంటలకు పనులకు హాజరయ్యారు. ఫోన్ నెట్‌వర్క్‌లో ఇబ్బందులు ఏర్పడడంతో కూలీల హాజరు నమోదులో ఆలస్యం జరిగింది. హాజరు నమోదు కాకపోవడంతో తాము ఒక రోజు కూలి నష్టపోతామని కూలీలు ఆందోళన చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి మండల పరిషత్‌లోని ఉపాధి హామీ కార్యాలయం చేరుకొని మాస్టర్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. వెంటనే కట్టలింగంపేటలో పనులు చేసే ప్రాంతానికి వెళ్లి హాజరు నమోదు చేసినట్లు ఏపీవో రాజయ్య తెలిపారు.

## 'గరిపెల్లి'కి బాల సాహిత్య పురస్కారం

ముస్తాబాద్ జూన్ 6: అమరవాది హైమావతి డాక్టర్ ఏసీంఎల్ ప్రసాద్ సాహిత్య పురస్కారానికి మండల కేంద్రంలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందిన గరిపెల్లి అశోక్ ఎంపికయ్యారు. ఈ నెల 13న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరుగనున్న వేడుక ల్లో అశోక్ పురస్కారం అందుకోనున్నారు.

## చోరీ కేసులో ఇద్దరికి ఏడాది జైలు

గాంధీ చౌక్, జూన్ 6: చోరీ కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కావేటి సృజన గురువారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. సిరిసిల్లకు చెందిన బొట్ల వెంకటస్వామికి రగుడు శివారులో కొంత స్థలం ఉన్నది. దానికి ప్రహరీ నిర్మా ణం చేసుకుని గేట్ పెట్టాడు. 31 జూలై 2023లో గేట్ చోరీ జరిగిందని సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చోరీరికి పాల్పడిన సిరిసిల్లకు చెందిన గూడూరి కిరణ్‌కుమార్, షేక్‌రియాజ్‌పాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ నరేశ్ కోర్టులో ఆరుగురు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ఇద్దరికి శిక్ష విధించారు.

## ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్

కలెక్టరేట్, జూన్ 6: జిల్లాలో 18ఏండ్లు పైబడిన వారందరికీ బాసిల్ కాల్మెట్-గ్యురిన్ (బీసీజీ) టీకా వ్యాక్సిన్ అందించనున్నట్లు జిల్లా వైద్యాధికారి డా సుమన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్‌వైజర్లకు డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందని, ఈ శిక్షణ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో శిక్షణ నిర్వహిస్తామని చెప్పారు. వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా వ్యా క్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణలో ఈ వ్యాక్సిన్ విజయవంతంపై అవగాహన కల్పించారు. కార్యక్రమములో డా రజిత, డా నయామ్‌జాన్, రాజ్‌కుమార్, బాలయ్య, లింగం, బిగింధర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి అరెస్ట్

వేములవాడ, జూన్ 6: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమాలకు పాల్పడిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ వీరప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. చంద్రగిరి పరిధిలోని తెట్టకుంటకు చెంది న చెన్నమనేని వెంకటేశ్వర్లు వద్ద సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి రమేశ్ రెండెకరాల భూమిని కొన్నాడు. అతడి వృద్ధాప్యాన్ని ఆసరాగా తీసుకున్న రియల్ వ్యాపారి రమేశ్ చెన్నమనేని జగన్ మోహన్‌కు చెందిన భూమిలోకి అక్రమంగా చొరబడి ప్లాట్లుగా మార్చాడు. అనుమతులు లేకుండా అక్రమంగా భూకబ్జా పాల్పడి ప్లాట్లను విక్రయించి ప్రజలకు మోసం చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని పేర్కొన్నారు. రమేశ్ వద్ద స్థలాలు కొనుగోలు చేసి మోసపోయిన ప్రజలు ఎవరైనా ఉంటే తమకు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని సీఐ తెలిపారు.

## బెదిరింపులకు పాల్పడిన ఒకరి అరెస్ట్

చందుర్తి, జూన్ 6: లింగంపేటలో కమటం లక్ష్మీరాజం అనే రైతును బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడ్డ గ్రామానికి చెందిన ఇండియా టీవీ తెలుగు చానల్ రిపోర్టర్ గుంటి గణేశ్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 23న లింగంపేట శివారులో వ్యవసాయ భూమి నిచదును చేస్తున్న ఓ రైతు వద్దకు వెళ్లి రూ.40వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, బాధితుడి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు గణేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరూ విలేకరులను అరెస్ట్ చేశామని, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

## అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌కు సన్మానం

సిరిసిల్ల రూరల్, జూన్ 6: సిరిసిల్ల అర్బన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై చేయి సాధించింది. ఎన్నికల బరిలో 12మంది బీఆర్ఎస్ అభ్యర్థుల్లో ఎనిమిది మంది విజయం సాధించారు. నాలుగో డివిజన్ అభ్యర్థి అడ్డగట్ల మురళి గెలుపు కోసం తంగళ్లపల్లి మండల నాయకులు విస్తృత ప్రచారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు మురళిని ఘనంగా సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సీనియర్ నేత పడిగెల రాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు అడ్డగట్ల భాస్కర్, కందుకూరి రామాగౌడ్, దిడ్డి రాజు, తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

ఇల్లంతకుంట, జూన్ 6: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో రాఘవేంద్ర ఆస్పత్రి (కరీంనగర్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరం